## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 25 ఫిబ్రవరి 2025 పేజీలు : 5 వెల : 2.00


## పీఎం కిసాన్ నిధులు విడుదల



పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు విడుదల అయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిహార్‌లోని భాగల్‌పుర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రైతులకు ఈ నిధులను అందించారు.దేశంలో 9.8 కోట్ల మంది రైతులకు 2,000 చొప్పున 22,000 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి.పీఎం కిసాన్ పథకం ద్వారా, దేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఆ ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఈ పథకాన్ని 2019లో ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ, ఈ పథకం ద్వారా ప్రతి రైతుకు వార్షికంగా 6,000 అందిస్తున్నారు. 19వ విడతలోని నిధులు విడుదల చేయడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక మద్దతు అందించడం చేపట్టారు.

## కార్మికులు బయటకు వస్తారని

### ఆశ ఉంది: మంత్రి కోమటి రెడ్డి




శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రమాద ఘటన చాలా విషాధకరమని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులు బయటకు వస్తారని ఎక్కడో చిన్న ఆశ ఉందన్నారు.వారిని రక్షించడమే తమ ముందున్న బాధ్యత అని, కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ప్రమాద ఘటన చాలా విషాధకరమని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులు బయటకు వస్తారని ఎక్కడో చిన్న ఆశ ఉందన్నారు. వారిని రక్షించడమే తమ ముందున్న బాధ్యత అని, కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇంత పెద్ద ప్రమాదం గతంలో ఎప్పుడూ జరగలేదని, కార్మికులు బయటికి వస్తారనే ఆశ ఉందని తెలిపారు మంత్రి కోమటి రెడ్డి. కార్మికులు వందల కిలోమీటర్ల దూరం దాటి పని కోసం వచ్చారని, వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## శ్రీస్వర్ణగిరి మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు..



భువనగిరియందాద్రి శ్రీ స్వర్ణగిరి మహాక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదవ రోజైన సోమవారం ఉదయం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్యారాధనలు పూర్తి చేశారు.అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ మాన్ మానేపల్లి రామారావు గ ద్వార తోరణ పూజ నిర్వహించి యాగశాల ప్రవేశం చేశారు. ఆలయంలోని యాగశాల లో చతుస్థానార్చన మూర్తి కుంభ హెూమములు నిర్వహించారు. అనంతరం ఇష్టి యాగశాలలో సకల శత్రు బాధలు రోగ నివారణకు సకల కార్య జయమును కాంక్షిస్తూ సుదర్శన ఇష్టి హావనమును నిర్వహించారు. పై కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ వారు తిరుచ్చి వాహనం మీద కొలువుదీరి ఆలయ తిరుమాడ వీధులలో విహరించారు. సాయంత్రం శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణ లో శ్రీ వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో సీఎం రేవంత్ రెడ్డి

## బండి సంజయ్‌కి సీఎం రేవంత్ సవాల్




ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ ను ఎందుకు అరెస్టు చేయడం లేదని బండి సంజయ్ మాట్లాడుతున్నారని, ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్ అరెస్టును అడ్డుకుంటున్నది బీజేపీనేనని అన్నారు. విదేశాల్లో ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు లను విదేశాల నుంచి రప్పిస్తే 24 గంటల్లోనే కేటీఆర్ ను అరెస్టు చేస్తామని అన్నారు. అదేవిధంగా కేటీఆర్ ను అరెస్టు చేయకుండా బీజేపీ అడ్డుకుంటోంది.ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ను బీజేపీ బ్లాక్ మెయిల్ చేస్తోంది.కేటీఆర్ అరెస్టు కాకుండా చూస్తున్నందుకు బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదు,ఎన్నికల్లో పోటీ చేయలేని వాళ్లు ఉపఎన్నికల్లో గెలుస్తామంటున్నారు.పదేళ్లలో రాని ఉపఎన్నికలు ఇప్పుడు ఎందుకు వస్తాయి.2021లో కుల గణన, జనగణన ఎందుకు చేయలే బండి సంజయ్, కిషన్ రెడ్డి చెప్పాలి,కులగణన చేసి వందేళ్ల సమస్యను ఏడాదిలోనే పరిష్కరించా,మా లెక్కలు తప్పని సొల్లు వాగుడు వాగుతున్నారు.కేసీఆర్ సర్వేలో బీసీలు 51 శాతం వచ్చారు.మేము చేసిన సర్వేలో 56 శాతానికి పైగా బీసీలు,మా సర్వే కరెక్టా, కేసీఆర్ సర్వే కరెక్టా చెప్పాలి అన్నారు.

## డాక్టర్‌పై హత్యాయత్నం కేసులో సెన్సేషనల్ ట్విస్ట్

### మేడంగారిదే స్కెచ్ అంతా.. మామూలు యవ్వారం కాదుగా..





వరంగల్‌లో డాక్టర్ సుమంత్ రెడ్డిపై ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనలో సెన్సేషనల్ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యే సుమంత్ రెడ్డి మర్డర్ కోసం ప్లాన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నారు.సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియా తన ప్రియుడు సామ్యూల్‌తో కలిసి భర్తను అడ్డు తొలగించుకునేందుకు స్కెచ్ గీసింది. దీనికి ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహకరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఫిబ్రవరి 19న వరంగల్ %-% బట్టుపల్లి ప్రధాన రహదారిపై డాక్టర్ సుమంత్‌పై దాడి జరిగింది. కారులో వెళ్తున్న డాక్టర్ సుమంత్ రెడ్డి కారుకు ముగ్గురు వ్యక్తులు కారుకు అడ్డు వచ్చి.. కారును ఆపారు. ఆయనను కారులో నుంచి కిందకు లాగి ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని స్థానికుల సహాయంతో కొన ఊపిరితో ఉన్న బాధితుడిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు పోలీసులు. దాడికి పాల్పడిన వారు ఎవరు? వైద్యుడు సిద్దార్ధ్‌ను ఎందుకు చంపాలనుకున్నారు? వ్యక్తిగత కక్ష్యలు ఏమైనా ఉన్నాయా..? లేక గంజాయి బ్యాచ్ ఏమైనా డాక్టర్‌పై దాడికి పాల్పడిందా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డిలో కొన్ని రోజులు ప్రాక్టీస్ చేశారు. ఆ సమయంలో అతడి భార్య ఫ్లోరా ఓ జిమ్‌లో జాయిన్ అయింది. అక్కడే ఆమెకు జిమ్ ట్రైనర్ సామ్యూల్ అనే యువకుడు పరిచయమయ్యాడు. వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. ఆ విషయం సుమంత్‌కు తెలిసిపోవడంతో వరంగల్‌కు షిఫ్ట్ అయిపోయారు. సుమంత్ కాజీపేటలో క్లినిక్ పెట్టుకున్నారు. ఫ్లోరా రంగశాయిపేటలోని డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా జాయిన్ అయింది. మరోవైపు ప్రియుడు సామ్యూల్‌తో ఫ్లోరా టచ్‌లోనే ఉంది. భర్త సుమంత్‌ను చంపేస్తే ఇద్దరం కలిసి ఉండవచ్చని ఫ్లోరా, సామ్యూల్ నిర్ణయించుకున్నారు. వీరి మర్డర్ ప్లాన్‌కు ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహాయం చేశాడు. సుమంత్ ను చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు స్కెచ్ వేశారు. యాక్సిడెంట్ ప్లాన్ విఫలం అవడంతో ఐరన్ రాడ్లతో కొట్టి చంపేందుకు ప్లాన్ బీ.. వేశారు. ఈ నెల 20న రాత్రి ఖాజీపేట నుండి బట్టుపల్లి బైపాస్ రోడ్డు పై వస్తుండగా ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ఇక సర్కార్ బడుల్లో ఏఐ విద్య...

### పైలెట్ ప్రాజెక్ట్ గా అమలు




రాష్ట్రవ్యాప్తంగా సర్కార్ స్కూళ్లలో ప్రాథమిక స్థాయిలో చదువుతున్న విద్యార్థుల్లో కనీస అభ్యర్థన సామర్థ్యాలను పెంచేందుకు ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్(ఏఐ) అమలుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు పాఠశాల విద్యాశాఖ 1 నుంచి 5వ తరగతి వరకు ఫౌండేషనల్‌లిటరసీ న్యూమర్సీ(ఎఫ్ఎల్ఎన్?) ప్రోగ్రామ్ కు చర్యలు తీసుకుంటోంది.ఇప్పటికే టీచర్లకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడంతో పాటు టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్‌టెక్ట్స్‌బుక్స్, వర్క్‌బుక్స్, హ్యాండ్ బుక్స్?ముద్రించి సరఫరా చేసింది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా ఎఫ్ఎల్ఎన్?ప్రోగ్రామ్ మరింత మెరుగ్గా అమలు చేయనుంది. ఇందుకోసం రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా మెదక్, భద్రాద్రి, ఖమ్మం, నారాయణపేట, మేడ్చల్, భూపాలపల్లి జిల్లాలు ఎంపిక అయ్యాయి. ఒక్కో జిల్లాలో 6 ప్రైమరీ స్కూళ్ల చొప్పున మొత్తం 36 స్కూళ్లలో ఈ ప్రోగ్రామ్ అమలు చేయనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన జిల్లాల్లో పైలట్ స్కూళ్లు ఇవే..మెదక్ జిల్లాలో తూప్రాన్, కాళ్లకల్, నర్సాపూర్, బూర్గుపల్లి, నిజాంపేట, మాసాయిపేట మండల పరిషత్ ప్రైమరీ స్కూల్స్‌ఎంపికయ్యాయి. భద్రాద్రి జిల్లాలో హన్మాన్‌బస్తీ, కేటీపీఎస్ కాలనీ, వికలాంగుల కాలనీ, తాతగుడిసెంటర్, పాలకొయ్య తండా, ఓల్డ్ కొత్తగూడెం ప్రైమరీ స్కూల్, ఖమ్మం జిల్లాలో ఎన్ఎస్ సీ ఖమ్మం, మల్లెమడుగు, పాండురంగాపురం, సత్తుపల్లి, సింగారెడ్డిపాలెం, రాజేంద్రనగర్ ప్రైమరీ స్కూల్స్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జనతానగర్, కొంపల్లి, ప్రగతి నగర్, మల్లాపూర్, ఎల్లమ్మ బండ, బహదూర్?పల్లి, నారాయణపేట్?జిల్లాలో గూడెబెల్లూర్, ముడుమల్, కొల్లంపల్లె, దామరగిద్ద, కర్ని, శివాజీ నగర్, వికారాబాద్ జిల్లాలో ఓల్డ్‌తాండూరు(తెలుగు మీడియం), దౌల్తాబాద్, కొట్?బాస్‌పల్లి, రేగడ్‌మేల్వార్, మల్కాపూర్‌గని, తాండూర్(ఉర్దూ మీడియం) స్కూళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్ అమలు కానుంది.

## సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ఉచితంగా యూనిఫామ్ ఇవ్వాలి



**-అక్రమ వసూళ్లను నిలిపివేయాలి..**
**-ఏ ఐ టీ యూ సి నాయకులు డిమాండ్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 24 చుంచుపల్లి మండలం (మన వార్త ప్రతినిధి)** సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు టెండర్ లో పేర్కొన్నట్లుగా టర్మ్స్ అండ్ కండిషన్స్ ఆధారంగా ఫ్రీగా యూనిఫాం,షూస్ ఇతర పరికరాలు ఇవ్వాలని, వృత్తి పన్నును రద్దు చేయాలని,యూనిఫామ్ పేరుతో అక్రమ డబ్బు వసూళ్ల దందాను నిలిపివేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏ ఐ టీ యూ సి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. సోమవారం నాడు కార్పొరేట్ లో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ నందు ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం సెక్యూరిటీ జిఎం శ్రీ సిహెచ్ లక్ష్మీనారాయణ గారికి పర్సనల్ జిఎం,జిఎం.యం.పి మరియు సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ లకు వినతి పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో సంస్థ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నిరుద్యోగ యువకులు,సింగరేణి ప్రభావిత ప్రాంత మరియు నిర్వాసితులు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారని వీరికి విధినిర్వాణకు అవసరమైన యూనిఫామ్స్,బూట్లు,వాన,చలికోట్లు ఇతరములు ఫ్రీగా సరఫరా చేయవలసి ఉండగా సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వల్ల కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా వేలాది రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నారని,పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందని విమర్శించారు.ఇప్పటికైనా కొత్తగా ప్రారంభమయ్యే ప్రతి టెండర్ లో మరియు టెండర్ పొందుతున్న కాంట్రాక్టర్లకు యూనిఫామ్ పేరుతో డబ్బులు వసూళ్లను నిలిపియుటకు ఆదేశాల జారీచేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ గార్డ్స్ అందరికీ ఇన్సూరెన్స్ చేపించాలని, దూర ప్రాంతాల డ్యూటీలు చేసే వారికి కన్వేయన్స్ సౌకర్యం కల్పించాలని, వీరికి విధిస్తున్న వృత్తి పన్నును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాకీర్ హుస్సేన్,కమలాకర్,శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిక్షణ కార్యక్రమం...





**ఇల్లంతకుంట ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం,పౌష్టికాహారం,పరిశుభ్రతలపై ( విఓఏలు,వీఓ,ఓబీ )లకు ఆరోగ్య కమిటీ సభ్యులకి ఐకెపి ఆధ్వర్యంలో సోమవారం రోజున శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ఆరోగ్యం బాగుంటేనే పని చేయగలుగుతాం,తద్వారా ఆదాయం వస్తుంది,ఫలితంగా కుటుంబం-గ్రామం-దేశం అభివృద్ధి చెందుతుంది అని తెలియజేశారు.అందువలన ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ సరైన ఆహారానికి సంబంధించిన పిండి పదార్థాలు,మాంసకృత్తులు,కొవ్వులు,విటమిన్లు,ఖనిజ లవణాలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవడం,ఆరోగ్య సంరక్షణ చర్యలు అయినటువంటి ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించడం,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,పిల్లల కి టీకాలు సరైన సమయాల్లో ఇప్పించడం,వ్యాయామం చేయడం లాంటివి తప్పనిసరిగా పాటించాలని అన్నారు.మహిళ గర్భిణిగా నిర్ధారించిన నుండి డెలివరీ అయ్యి పాప వయస్సు 2 సంవత్సరాలు వచ్చేంతవరకు అయ్యే వెయ్యి రోజుల ప్రణాళికను తప్పనిసరిగా పాటిస్తే భవిష్యత్తులో పాప ఎలాంటి వ్యాధులు లేకుండా ఉత్తములుగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.మన గ్రామీణ ప్రాంతాల్లో పుష్కలంగా లభించే తాజా ఆకుకూరలు,కూరగాయలు,పండ్లు తీసుకోవాలని,ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని,ప్రతి మహిళ పై ఆరోగ్య,పౌష్టికాహార,పరిశుభ్రతలపై గ్రామ సంఘ సమావేశాల్లో అవగాహన కల్పిస్తూ,అంగన్వాడి మరియు వైద్య సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ బాగుండేలా చూసుకోవాలని తెలపడం జరిగింది.పై ఆహార నియమాలు పాటించటం వల్ల బీ.పి.షుగర్,క్యాన్సర్ లాంటి వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు.నేటి సమాజలో ఫోన్ కి ఎక్కువ బానిస అవుతున్నరని పిల్లలని దీని నుంచి దూరంగా ఉంచాలని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ శశికళ,వైద్యాధికారి డా.జీవనజ్యోతి,ఐ.సీ.డీ.ఎస్.సూపర్ వైజర్ చంద్రకళ,ఏ.పి.ఎం వాణిశ్రీ,సీ.హెచ్.ఓ శాంత,మండల సమాఖ్య ఒబీలు వనజ,కావ్య,పద్మ,ప్రమోద,సీ.సీ లువెంకటేశం,సదయ్య,రాజేశ్వరి,వీ.ఓ.ఏ.లు,వీ.ఓ.ఓ.బీ.లు,ఆరోగ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**-డిప్యూటీ తాసిల్దార్ కల్పన కి మెమో జారీ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.డిప్యూటీ తాసిల్దార్ కల్పన కోర్టు కేసు రిజిస్టర్ ని సక్రమంగా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తో రివ్యూ నిర్వహించారు. కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి పై తాసిల్దార్ తో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్టేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.కోర్టు రిజిస్టర్ ని పరిశీలించారు.కుల ధ్రువీకరణ మరియు సేవలను వెంటనే పరిష్కరించాలి. కళ్యాణ లక్ష్మి మరియు షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలన్నారు. మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## 27 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ




**-బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి..**
**- అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి..**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి24(మనవార్త ప్రతినిధి):**జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కనీస ప్రమాణాలు పాటించాలనీ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట రెడ్డి అన్నారు, సోమవారం రోజున కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ,బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షత జరిగింది, ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి,భోజనం,విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను డిస్ప్లే చేయాలని సూచించారు.ఫిబ్రవరి 27 నుండి మార్చి5 వరకు జిల్లాలోని ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్ మరియు ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలియచేసారు.ఈ లోగా ఆయా సంస్థలు,కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని,లేనిచో ఇన్స్పెక్షన్ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు.జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని,అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్,సిస్టర్ జెస్సీ సిరియాక్,సోషల్ వర్కర్లు జి సునీత,ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారుల జననం



**గజ్వేల్ ఫిబ్రవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో ఓ మహిళ సోమవారం ఒకే కాన్పులో ముగ్గురు చిన్నారులకు జన్మనిచ్చింది. గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మండలంలోని అడవి మసీదు గ్రామానికి చెందిన నర్సింలు, నాగరత్న దంపతులకు పెళ్ళైన ఏడు సంవత్సరాలకు గర్భం దాల్చింది. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం మొదటి కాన్పులోనే ముగ్గురు పిల్లలు (ఇద్దరు మగ, ఒక ఆడబిడ్డ)లకు జన్మనివ్వడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆర్ఎంఓ డాక్టర్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, తమ ఆసుపత్రిలో మహిళకు జరిగిన కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్ మంజుల, డాక్టర్ త్రివేణి అనస్థీషియా సుశీల , అఫ్రోజ్, ఓటీ సిబ్బందిని అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్ ఏర్పాటులను పరిశీలించిన జిల్లా కలెక్టర్....



**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీ..**
**-విద్యార్థులతో తెలుగు చదివించారు.**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సెంటర్ నంబర్ 127 లో గల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఏర్పాట్లను సోమవారం రోజు పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుతున్నారు అని ఆరా తీశారు. విద్యార్థులతో తెలుగు చదివించారు. పదవ తరగతి విద్యార్థులు ఎంత మంది ఉన్నారు..? ఈరోజు ఎంత మంది విద్యార్థులు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. ఉదయం 5 గంటలకు నిద్ర లేచి చదువుతున్నారా.అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ 24 రోజులు కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరుకుంటున్నారన్నారు. మధ్యాహ్నం భోజనని పరిశీలించారు. కలెక్టర్ స్వయంగా తన స్వహస్తాలతో విద్యార్థులకు భోజనాన్ని పెట్టారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటకు వాడే పదార్థాలను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం రాజు యాదవ్



**గజ్వేల్ ఫిబ్రవరి 24(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాజు యాదవ్ అన్నారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు యాదవ్ సోమవారం గజ్వేల్ లో మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన విజయవంతంగా కొనసాగుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని, త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని అలాగే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని, ధీమా వ్యక్తం చేశారు, బిజెపి, బిఆర్ఎస్ మాటలకే పరిమితమైన పార్టీలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు విడతల వారీగా అమలు చేస్తున్నారని, ఉచిత బస్సు ద్వారా మహిళలు సంతోషంగా ఉన్నారని,రైతు రుణ మాఫీతో రైతులు సంతోషంగా ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో యువకులు సంతోషంగా ఉన్నారని, అన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలి....



**హనుమకొండ జిల్లా కె యు ఫిబ్రవరి24(మనవార్త ప్రతినిధి):**కాకతీయవిశ్వవిద్యాలయంలో ఫుల్ వర్క్ లోడ్ తో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులని కాంట్రాక్ట అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రామచంద్రం కి పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై. రాంబాబు విజ్ఞప్తి చేసారు.ఒక దశాబ్దం పైగా పార్ట్ టైం అధ్యాపకులు ఎలాంటి పదోన్నతి లేకుండా పనిచేస్తున్నారు కాబట్టి రాబోయే పాలకమండలి సమావేశంలో పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ కోర్సులలో పనిచేస్తున్న 79 మంది అధ్యాపకులకు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో పనిచేస్తున్న 57 మంది అధ్యాపకులకి కాంటాక్ట్ అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకుల సమస్యను పాలకమండలి,ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేంద్రనాయక్,డాక్టర్ శేషు, డాక్టర్ దేవోజి నాయక్,డాక్టర్ సంజీవ్,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ స్వామి చరణ్, డాక్టర్ ఎడ్ల ప్రభాకర్,డాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలి



**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 24 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** జలమండలి యం.డి. అశోక్ రెడ్డి ని ఖైరతాబాద్ లోని తన కార్యాలయంలో కలిసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.వచ్చే ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రజలకు నీటి సమస్య లేకుండా చూడాలని, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఏడు జే.ఏ.సి కాలనీలలో డ్రేయిన్ ఔట్లేట్ ఏర్పాటుతో పాటు నీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని, కౌకూర్ జనప్రియ ఆర్కేడ్ లోని 600 ఫ్లాట్లకు మంచినీటి కనెక్షన్లను పునరుద్ధరించాలని, ఫాదర్ బాలయ్య నాగర్ రిజర్వాయర్లో తరచూ బోర్లు రిపేర్ అవుతున్నాయని, కొత్తవి,మల్కాజిగిరి నియోజకవర్గానికి సరఫరా అయ్యే నీటిని కొంతమేరకు పారిశ్రామిక అవసరాలకు సరఫరా చేయడంమానుకోవాలని,మంచినీటి సరఫరా సమయం పెంచాలని, గౌతం నగర్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ పునరుద్ధరించాలని, అదే విధంగా మల్కాజిగిరి పరిధిలోని 1300 మంది కన్సుమర్ల మీటర్ కాన్ నెంబర్లు మహీంద్రా హిల్స్ సెక్షన్ కు మార్చాలని కోరారు తద్వారా మంచినీటి సరఫరా కూడా మెరుగ్గా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు,అదే విధంగా నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 బోర్లకు మరమత్తులు చేయించాలని, మల్కాజిగిరి డివిజన్ కృపా ఆనంద్ అపార్ట్మెంట్స్ లో రెండు పవర్ బోర్లు వేయించాలని జలమండలి యం.డి. అశోక్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత,సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, జగదీష్ గౌడ్, డోలి రమేష్,అమీనుద్దిన్, లక్ష్మణ్ యాదవ్,శరణగిరి, సందీప్ రెడ్డి ఉన్నారు.

## పల్లె దవాఖానా ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...




**-పల్లె దవాఖానా లో బీపీ చెక్ చేసుకున్న కలెక్టర్ హనుమంతరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఉన్న పల్లె దవాఖానాని సోమవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. పల్లె దవాఖానా లో సేవలు ఎలా ఉన్నాయని దావాఖానాకు వచ్చే పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. పల్లె దవాఖానాలో కలెక్టర్ కు బీపీ చెక్ చేస్తున్న సిబ్బంది. అనంతరం దావాఖానలో రికార్డ్ లను పరిశీలించారు. డాక్టర్ మరియు సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశించడం జరిగింది. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజువారి
ఓపి ని తనికీ చేశారు.

## కుంభమేళా యాత్రికులు దుర్మరణం



**జహీరాబాద్, ఫిబ్రవరి 24 (మన వార్తా):** జహీరాబాద్ ప్రాంతానికి చెందిన కుంభమేళా యాత్రికులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మామిడ్గి గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి ఆయన భార్య విలాసిని, మల్గి గ్రామ నివాసి మల్ రెడ్డి తోపాటు మరో ఇద్దరు కుంభమేళా యాత్రకు వెళ్లారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంఘమంలో పుణ్య స్నానం ఆచరించిన వీరు తిరుగు ప్రయాణంలో కాశీకి బయలుదేరినట్లు తెలిసింది. కారులో వెళుతుండగా ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారును లారీ ఢీ కొన్న ప్రమాదంలో జహీరాబాద్ లో ఇరిగేషన్ ఢీఈ గా విధులు నిర్వహిస్తున్న వెంకట్ రెడ్డి (46), భార్య విలాసిని (40), మల్ రెడ్డి (40), కారు డ్రైవర్ తో కలిసి నలుగురు మృతి చెందగా, మిగతా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

## మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఎలవేణి రమేష్..



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన ఎలవేణి రమేష్ ను సోమవారం రోజున ఇల్లంతకుంట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్ లను ఐక్యం చేస్తూ ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి,పురోగతికి,సంక్షేమానికి,సామాజిక సాంస్కృతిక రంగాల్లో పురోభివృద్ధికి కృషి చేస్తానన్నారు.నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని ముదిరాజ్ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఎలవేణి రమేష్ కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం,ముదిరాజ్ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గొడుగు నర్సయ్య,బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కూనవేని బాలరాజు,ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్,పల్లె రాజశేఖర్,ఎంద్ర చందన్,రేగుల కార్తీక్,మండల వివిధ గ్రామాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యువత తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ ఎగ్ మేళా ఉచిత పంపిణీ నిర్వహించారు

**మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి అంతోని :** అల్వాల్ పట్టణ పరిధి కాలాజిగూడ లోని పెట్రోల్ బంకు వద్ద సోమవారం అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్, వెన్ కాబ్ చికెన్ ఆధ్వర్యంలో చికెన్,కోడిగ్రుడ్లు వినియోగం పై అవగాహనతొ పాటు, చికెన్ అండ్ ఎగ్ మేళ నిర్వహించారు.ఉడకబెట్టిన గుడ్లను చికెన్ తిను పదార్థాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కోళ్ళ ఫారాలలో బర్డ్ ప్లై వస్తున్న వదంతుల వలన ప్రజలు చికెన్, కోడి గ్రుడ్లు తినుటకు బయపడుచున్నారని, ప్రస్తుత పరిస్థితులో కోడి మాంసం,కోడి గ్రుడ్లు బాగా ఉడికించి తినటం వలన మనుష్యులకు ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదని వెల్లడించారు. ప్రజలందరికి చికెన్, కోడి గుడ్లు వినియోగంచటం పై అవగాహన కల్పించేందుకు ఈ చికెన్ మేళా ఏర్పాటు చేశామని తెలిపారు. పైగా వీటివలన మంచి ప్రోటీన్ లభిస్తుందని తద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్య నిపుణులు శాస్త్రీయంగా తెలియచేయుచున్నారని స్పష్టం చేశారు. కావున ఇదే విషయం కరోనా టైమ్ లో కూడా నిరూపితమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల దృశ 25 నుంచి 27 వరకు మద్యం దుకాణాలు బంద్...



**-భువనగిరి జోన్ పరిధిలో వైన్స్ లు బార్లు బంద్..**

**-నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే చట్టపరమైన చర్యలు తప్పవు..**

**-రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 24 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఈనెల 27న జరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ భువనగిరి జోన్ పరిధిలో 25 వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి 27వ తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు మద్యం షాపులు , రెస్టారెంట్లు , హెూటల్లు , క్లబ్బులు మరియు ఇతర అన్ని రకాల మద్యం అమ్మకాలను నిలిపివేస్తూ తెలంగాణ ఎక్సైజ్ చట్టం-1968 , సెక్షన్ 20 , ప్రకారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. “డ్రై డే” ఆదేశాలు అమలులో ఉన్న ఈ రెండు రోజులలో సాధారణ మద్యం షాపుల తోపాటు ఇతర రకాల మద్యం అమ్మకాలకు లైసెన్సులు పొందిన వారు కూడా ఎటువంటి అమ్మకాలు లేదా సర్వ్ చేయడం జరపకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలను అతిక్రమించి మద్యం అమ్మకాలు జరిపే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉండడం వల్ల ఎటువంటి మద్యం అమ్మకాలూ జరగకుండా అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## పవిత్ర రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి24(మనవార్త ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల రెండో తేదీ నుండి ప్రారంభమవుతున్న రంజాన్ మాసం పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ,ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్,పౌరసరఫరాలు, తదితర శాఖల అధికారులతో పాటు పలువురు మత పెద్దలు పాల్గొని ఏర్పాట్ల విషయమై చర్చించారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గతంలో మాదిరిగానే రంజాన్ మాసానికి అధికారులు ఏర్పాట్లను వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు.మార్చి రెండవ తేదీ కల్లా అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలన్నారు. మసీదుల వద్ద సరిపోయే తాగునీటి సౌకర్యాన్ని ఆర్డబ్ల్యూఎస్,జీడబ్ల్యూఎంసి అధికారులు కల్పించాలన్నారు. తాగునీరు అవసరమైన చోట్ల అదనంగా నీటి ట్యాంకర్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.మసీదుల వద్ద డస్ట్ బిన్లను ఏర్పాటు చేయాలని,ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ జరగాలన్నారు.పవిత్ర మాసం కాబట్టి మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు.ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందుగా ఆఫీసు నుండి వెళ్లేందుకు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని,24 గంటల పాటు దుకాణాలు తెరిచి ఉంటాయని తెలిపారు.శుక్రవారం, ముఖ్యమైన రోజుల్లో మసీదుల వద్ద ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని, అవసరమైతే అంబులెన్స్ ను కూడా సిద్ధంగా ఉండేటట్టు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ముందుగానే ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలన్నారు.ఆర్డీవోలు, తహసిల్దార్లు తమ పరిధిలోని మసీదులలో ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు. రంజాన్ పండగకు సంబంధించిన ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.మత పెద్దలు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఏర్పాట్లను చేస్తామన్నారు. పవిత్ర రంజాన్ ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ అధికారులు హెల్ప్ లైన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లయితే ఏవైన సమస్యలు ఏర్పడినట్లయితే ఆ నెంబర్ ను సంప్రదించాలన్నారు.ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తమ శాఖ తరఫున ఏర్పాట్లను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి,డిపిఓ లక్ష్మీ రమాకాంత్,తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో పాటు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం..




**-వ్యవసాయ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):** ప్రకృతి సిద్ధమైన సేంద్రియ వ్యవసాయం తో వంతంగా వుంటామని వ్యవసాయ అధికారులు తెలిపారు.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మరోహ్ నిధి కార్యక్రమం సందర్భంగా గ్రామ నవనిర్మాణ సమతి ఆధ్వర్యంలో జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రం లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకి నైపుణ్యత శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే కషాయాల గూర్చి రైతులకి శిక్షణ తరగతులు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని మరియు ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు సర్టిఫికెట్స్ కూడా ఇవ్వాలని, ఎస్ హెచ్ జి అంగన్వాడి సెంటర్లు ఐకెపి ద్వారా రైతులకి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం జనరల్ సెక్రెటరీ పరిపాటి విజయగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు ఎక్కువ వాడటం వలన భూసారం తగ్గుతుందని,రసాయనాలు కొట్టిన ఆహారాన్ని మనం తీసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మహిళా రైతులు ముందుకు రావాలని మన దేశానికి ఆదర్శంగా ఉండాలని కోరారు.ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటల వల్ల మనమందరము ఆరోగ్యకరంగా ముందు తరాలకి చరిత్రగా ఉంటావని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయంలో పండించిన పంటలకు మంచి దిగుబడి తోపాటు గిట్టుబాటు ధర లభిస్తుందని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మరియు హెడ్ డా.ఎన్. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తమ ఇంటి వరకు తినడానికి ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా పండించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నవనిర్మాణ సమితి జనరల్ సెక్రెటరీ పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.భాగ్య లక్ష్మి , కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు, జమ్మికుంట వ్యవసాయ అధికారి షేఖ్ ఖాదర్ హుస్సేన్ మరియు కె.వికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ , డి శ్రీనివాస్ రెడ్డి , జి వేణుగోపాల్, ప్రశాంతి మరియు ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ యాదవ్ ప్రాజెక్టు కన్సల్టెంట్ బి రమాకాంత్, క్లస్టర్ కోఆర్డినేటర్స్ కర్రె మురళీధర్, గుర్రం అశోక్, మరియు ఫీల్డ్ స్టాప్, 150 మంది రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి లక్ష రూపాయల చెక్కును ఇచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి



**ఫిబ్రవరి 24 మన వార్తా ప్రతినిధి**

తలకొండపల్లి మండలం అంతారం గ్రామపంచాయతీ లో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి తమ వంతు సహాయం చేయమని వెళ్లిన అంతారం గ్రామస్తులకు ఈరోజు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా అంతారం గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి లక్ష రూపాయల చెక్కును ఇవ్వడం జరిగిందని ఇంకా ఏమైనా అవసరం ఉంటే తమ వంతు సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో



**గంభీరావుపేట ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి** భాగంగా తేది 24-02-2025 రోజున గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకామర్స్ విభాగం ఆధ్వర్యంలోఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ బ్యాంకు ఖాతా యొక్క ఆవశ్యకత పొదుపు పథకాలు, బీమా పథకాల ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్బీఐ కౌన్సిలర్లు రమేష్ మరియు భారత్ డిపాజిట్ల రకాలు, సైబర్ నేరాలు మరియు అవి జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏటీఎం కార్డు యొక్క ఉపయోగాలు, యూపీఐ ఖాతాల గురించి, వివిధ రకాలైన పొదుపు పథకాల గురించి క్షుణ్ణంగా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్ ,కామర్స్ విభాగం అధ్యాపకులు ఎ.మనోహర్, కే .మహేష్ , ఎం.జగన్నాథం, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డా.ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డా.శ్రావణ్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీఎన్నికలలో భాగంగా ఇంటింటికి ప్రచారం



**గంభీరావుపేట ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అయినటువంటి అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీద ప్రసాద్ రెడ్డి బిజెపి నాయకులు పత్తి స్వామి రాజు గౌడ్ రాజేందర్ రెడ్డి సత్యనారాయణ గుర్రపు నాగరాజు కోడె రమేష్ కిషన్ రావు పెండల బాలయ్య రాజు నాగరాజుగౌడ్ శ్రీనివాస్ మోహన్ రాజు టేకుమల్ల రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ్ మేరీ హై స్కూల్ 40 వ వార్షికోత్సవ వేడుకలు



**– ముఖ్య అతిథిలు గా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, బ్రహ్మకుమారి బి.కె ఉమా..**

**కంటోన్మెంట్ ఫిబ్రవరి 24 మన వార్త ప్రతినిధి అంతోని :** విజయ మేరీ స్కూల్ వేడుకలులో విద్యార్థులు చేసినఆట పాటలుకార్యక్రమాలతో శ్రోతలను అలరించాయి.బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఉన్న విజయ్ మేరీ హై స్కూల్ లో 40వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయ్ మేరీ హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ ఏ.లూర్దుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు బిజెపి కార్యవర్గ సభ్యుడు ఏ.పరశురాం,మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆనంద్ బాబు,డాక్టర్ సంజీవరెడ్డి, బ్రహ్మకుమారి బి.కే ఉమ ముఖ్య అతిధులకు హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ విజయ్ మేరీ స్కూల్ ఎంతో చరిత్ర ఉన్నదని దాని గురించి అంతగా చెప్పాల్సిన అవసరం లేదని దాని యొక్క చరిత్ర అందరికీ తెలుసు అని పాఠశాలలో చదివిన విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న స్థాయిలను ఎదిగారని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు బిజెపి కార్యవర్గ సభ్యుడు ఏ పరుశురాం మాట్లాడుతూపాఠశాల జీవితం బంగారు,స్కూల్ డేస్ మన జీవితాంతం గుర్తు ఉంటాయి,స్కూల్ దశ విద్యార్థులకు ఎంతో అపురూపమైనదని, మధురమైన రోజులని గుర్తుపెట్టుకొని చిరకాలం మన వెంటే ఉంటాయని పరుశురాం స్పష్టం చేశారు. ఇటువంటి మధురమైన మూమెంట్స్ జీవితం ఎప్పుడూ స్కూల్ డేస్ తర్వాత రావన్నారు. ఎంత పెద్దవారైనప్పటికీ పాఠశాల రోజులు మర్చిపోలేమన్నారు.పిల్లల్ని టీచర్లు తీర్చిదిద్ది ఈ సమాజాన్ని ఎదుర్కొని ఈ నిలబడి బాగుపడేటట్టు తీర్చిద్దేది టీచర్లు మాత్రమే అన్నారు.మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు, పాఠాలు చెప్పిన టీచర్లకు మన కంటోన్మెంట్ కు మన దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిచారు.ముఖ్యంగా విద్యార్థులకు తల్లి ప్రథమ గురువు అని అనండి, విద్యాబుద్ధులు నేర్పించేవారు గురువులేనని అందుకే అందరూ గురువులను గౌరవించాలని చెప్పారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ లూర్దుమార్ రెడ్డి అతిథులను శాలువా తో సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను శ్రోతలను అల్లరించాయి.అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రముఖులు చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**
ఎమ్మెల్సీ బీ జె పి అభ్యర్థి అంజిరెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జమ్మికుంట మాజి జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్ అన్నారు.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన గ్రాడ్యుయేట్స్ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం మాజి జడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్ పార్టి శ్రేణులతో కలసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ పట్టబద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును అంజిరెడ్డికి వేయాలని కోరారు. ప్రశ్నించే గొంతు ఉన్నప్పుడే నిరుద్యోగుల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. అధికార పార్టీ నాయకులకు ఓటు వేస్తే ప్రశ్నించే శక్తి ఉండదని చెప్పారు. నిరుద్యోగి ఉద్యోగి సమస్యలు పరిష్కారం కావాలంటే కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని చెప్పారు. విద్యావంతుల సమస్య పరిష్కరించే వారు మాత్రమే అంజిరెడ్డి మాత్రమే అని అన్నారు.విద్యావంతులు వారి యొక్క విలువైన ఓటును వృధా చేసుకోవద్దని పట్టబద్రులకు సూచించారు. జమ్మికుంట విద్యావంతులకు ప్రశ్నించే తత్వం ఎక్కువని అన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాచపల్లి వెంకటేష్, పొట్యాల మల్లేష్, రాజ్ కుమార్,విక్రమ్ సమ్మయ్య, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**వర్గల్ ఫిబ్రవరి 24,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నాచారం గుట్ట వర్గల్ మండలం, సిద్దిపేట జిల్లా నందు నేటి నుండి అనగా 24-02 -2025 సోమవారం నుండి 27-02-2025 గురువారం వరకు మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో భాగంగా నేడు శివాలయం అర్చకులు శ్రీ త్రిగుల్లా విద్యాసాగర్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ,స్వస్తి పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన, రుద్ర నవగ్రహ అవనము, నాగావళి దళ పూజ తదుపరి తీర్థ ప్రసాద వితరణ శివాలయం నిర్మాణ దాతలు శ్రీ కృష్ణారావు దంపతులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు అర్చకులు హరిప్రసాద్ శర్మ రమేష్ శర్మ గోపాలకృష్ణశర్మ రామకృష్ణ శర్మ ఇట్టి కార్యక్రమమును నిర్వహించినారు దేవస్థాన సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసినారు.

## అంబరాన్నంటిన 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు




**-హన్మాజిపేట స్కూల్లో కలుసుకున్న పూర్వ విద్యార్థులు...**
**-పూర్వ విద్యార్థుల జన జాతర..**

**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ )**1949–2025 వజ్రోత్సవం – మహానందోత్సవంహన్మాజిపేట ఒడిలో 75 ఏళ్ల బడి పండుగ దశాబ్దాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు.ఈ పాఠశాల నుంచి చదివి ఉన్నత స్థానాల్లో.వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వజ్రోత్సవ 75 వసంతాల వేడుక సంబరాలు అంబరాన్నంటాయి.పదోతరగతి చదివిన అనంతరం కొన్నేళ్లకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మే శనం జరుపుకోవడం షరా మామూలే. కానీ ఇక్కడ మాత్రం 75 వసంతాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు జరుపుకొని సుమారు రెండు వేలకు పైగా పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగి పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు, స్వర్గీయ సి. నారాయ ణరెడ్డి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. నెల రోజులుగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల కోసం పూర్వ విద్యార్థులు కలవాలనే తపన తో కొంతమంది యువకులు, పూర్వ విద్యార్థుల పట్టుదల,శ్రమ, కళ నేడు నిజమైంది. సి.నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల కోసం మూడెకరాల సొంత స్థలాన్నిచ్చిన ఈ ప్రభుత్వ పాఠశాలలోనే ఈ మూడు తరాల వేడు కలు ముచ్చటగా జరిగాయి. హన్మాజిపేటతో పాటు దాదాపు పది గ్రామాల పూర్వ విద్యార్థినీవి ద్యార్థులు, అప్పటి కొంతమంది అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు సన్మానం చేశారు. పాఠశాలలో చదువుకున్న పదోతరగతి విద్యార్థుల బృందం పరిచయ కార్యక్రమం నిర్వ హించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిని గుర్తుచేసుకుంటూ పోటాపోటీగా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు దిగారు. వజ్రోత్సవాల్లో చిన్నారుల ఆటపాట అందరిని అలరించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు కార్యక్రమానికి హాజరు కాలేదు వారు వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సందేశాన్ని పంపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కు అభినందనలు తెలుపుతూ పంపించిన సందేశాన్ని టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సభకు చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నుండి 2025 సంవత్సర వరకు 75 బ్యాచ్ ల పూర్వ విద్యార్థులను ఒకే వేదిక పైకి తీసుకురావడం సంతోషకరమన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.హాజరైన ప్రముఖులకు భోజన ఏర్పాట్లను 1982- 83 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు, అతిథులకు భోజన ఏర్పాట్లు చేసిన 1982-83 బ్యాచ్ కు నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని లాయక్ పాషా, తాటిపల్లి శ్రీనివాస్, దుర్గం పరశురాం, కొలిపాక శ్రీనివాస్ విజయవంతం చేయగా వారికి బ్యాచ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## అతీక్ కు ఆర్థిక సహాయం అందజేస్తున్న సహచర పూర్వ విద్యార్థులు




**-సహచర నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన పూర్వ విద్యార్థులు..**

**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ )**
మూడు దశాబ్దాల క్రితం 30 మంది విద్యార్థులు కలిసి చదువుకున్నారు 1991- 92 ఎస్ఎస్ సి బ్యాచ్ . సుమారు మూడు దశాబ్దాల క్రితం విడిపోయిన విద్యార్థులు వివిధ రంగాల్లో తమ జీవితాలను కొనసాగిస్తున్నారు.వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వజ్రోత్సవాల సందర్భంగా వారంతా కలుసుకున్నారు. ఆనందోత్సవాలు జరుపుకునే క్రమంలో మహమ్మద్ అతీక్ అనే పూర్వ విద్యార్థి ఆర్థికంగా బలహీనంగా ఉన్నాడని సహచర పూర్వ విద్యార్థులు తెలుసుకున్నారు వెంటనే స్పందించి 50 వేల నగదును ఆర్థిక సహాయం అందజేశారు ఆర్థిక సాయం అందజేసిన సహచర పూర్వ విద్యార్థులకు అతిక్ కృతజ్ఞతలు తెలిపారు.

## రైతాంగానికి యూరియా కొరత లేకుండా పాలకులు అధికారులు చర్యలు తీసుకోవాలి



**-బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్...**
**బోయిన్పల్లి ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి చేపూరి హరీష్)**
సిరిసిల్ల జిల్లా లో మరో నెల రోజుల్లో రైతాంగానికి వరి పంట చేతికందే సమయంలో యూరియా బస్తాలు అందుబాటు లేకపోవడం వల్ల, కొరత ఉండటం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులకు సరిపడా యూరియా బస్తాలు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైంది కాబట్టి ఇప్పటికైనా రైతాంగం సమస్యను దృష్టిలో పెట్టుకొని వరి పంట నష్టపోకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తము అయ్యి రైతాంగానికి వెన్నుదన్నుగా ఉండవలసిన అవసరం ఉంది. యుద్ధ ప్రాతిపదికన సహకార సంఘం సొసైటీల ద్వారా, రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని , అలాగే రైతుల నష్టపోకుండా, యూరియా బస్తాలు ఎక్కువ రేటు పై అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని, బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ ఈ ప్రభుత్వాన్ని కి పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది అన్నారు.

## మహాశివరాత్రి కి రామప్పలో ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు పిబ్రవరి 24 మనవార్త**
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం సాయంకాలం శ్రీ రామలింగేశ్వర రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి జరిగే జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేశామని, నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.మహా జాతరను పురస్కరించుకొని ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగిందని మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతించవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు మహా జాతరను పురస్కరించుకొని సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్, మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు స్వచ్ఛమైన మంచినీటి అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన క్యూలైన్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల ఎం సంపత్ రావు, ఆర్డిఓ వెంకటేష్,డి.ఎస్.పి రవీందర్, ఎండోమెంట్ ఈవో శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, సరఫరా ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సిఎం సభకు తరలిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జరిగిన పట్టభద్రుల సంకల్ప సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు.సభమధ్యలో సీఎం రేవంత్ రెడ్డి ప్రణవ్ ను ఆత్మీయ పలకరింపు చేశారు.అనంతరం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డినీ గెలిపిస్తే పట్టభద్రుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా నరేందర్ రెడ్డి ఉంటాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టభద్రులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ స్నిఫర్ డాగ్ టీంతో పేరూరు పీఎస్ ఎస్సై జీ కృష్ణప్రసాద్ తనిఖీలు



**వాజేడు పిబ్రవరి 24 మనవార్త**

ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు, ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆదేశానుసారం, వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో పేరూరు ఎస్ఐ జి.కృష్ణప్రసాద్ పోలీసు సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి పేరూరు,ధర్మవరం గ్రామాలలోని అన్ని కిరాణా షాపులు,పరిసరా గ్రామలలో,చత్తీస్గడ్ నుంచి వచ్చే వెళ్లే వాహనాలను నార్కోటిక్ స్నిఫర్ డాగ్ టీంతో క్షుణ్ణంగా తనిఖీలు చేసినారు. మండలంలో ఎవరైనా గంజాయి అమ్మిన, సేవించిన కఠిన చర్యలు తప్పవు అని పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జీ కృష్ణప్రసాద్ హెచ్చరించారు.

## భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించాలి



**ఇల్లంతకుంట ఫిబ్రవరి 24(మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి గెలుపు కోసం బిజేపీ కార్యకర్తలు ప్రచారం కొనసాగించారు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టుబద్రులను కోరారు ఈ కార్యక్రమం లో భూమల్ల ప్రశాంత్ చదవాల రవి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు కనకారావు తాళ్లపల్లి రేవంత్,జంగిటి మహేశ్,తాళ్లపల్లి నాగరాజు,పట్టభద్రులు పాల్గొన్నారు.

## దాతృత్త్వ గుణం అలవర్చుకోవాలి



**-మండల విద్య శాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు...**

**వాజేడు పిబ్రవరి 24 మనవార్త**

వాజేడు మండలంలోని అరుణాచలం పురం ప్రాథమిక పాఠశాలలో కీర్తిశేషులు బోధ బోయిన సుబ్బయ్య ఆరవ వర్ధంతి కార్యక్రమంలో వాజేడు మండల విద్య శాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.సుబ్బయ్య కుమారుడైన పరమేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్నారు.తన తండ్రి స్మారకార్థం పాఠశాల విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేసి సుబ్బయ్య గారి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులందరికీ ప్లేట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ తేజవత్ వెంకటేశ్వరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో నీ వ్యక్తులు పరమేశ్వరరావును ఆదర్శంగా తీసుకొని దాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో మండల సిఆర్పిలు ఉపాధ్యాయులు పోరికా స్వరూప్ సింగ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సాయమ్మ,మడకం భీమయ్య ఉపాధ్యాయులు కౌసల్య, చంద్ర లీల మంగ ఈశ్వరి లు పాల్గొన్నారు.

## ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డ్ అందుకున్న ఆంబాల ప్రభాకర్ (ప్రభు)



**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**

హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీలలో పాల్గొన్న జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) కు గత సంవత్సరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రభుకు 2025 సంవత్సరంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డును సుప్రీం కోర్టు న్యాయవాది చేతుల మీదుగా అందుకున్నారు.ప్రభు ను ఈ అవార్డు ఎంపిక చేసి, ప్రోత్సహించినతెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుకు ప్రయిడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..




**- అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలి..**
**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కె బాపురావు...**
**- కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన...**
**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి వినతి...**

**కరీంనగర్,ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి):**

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపురావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయన్నారు. జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రీవ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలెక్కి, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్లస్థలాలు ఇవ్వాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలన్నారు. జర్నలిస్తుల కంట్రిబ్యూషన్ ను ప్రభుత్వమే భరించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే రెండుసార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలుచేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ఇందుకోసం ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని తేవాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలన్నారు. అర్హత ఉన్న చిన్న, మధ్య తరహా పత్రికలు ఎంపానెల్మెంట్లో చేర్చాలన్నారు. డిజిటల్ మీడియాను గుర్తించాలని కోరారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలు వివాదంగా మారాయని వెంటనే ఆ సమస్యను పరిష్కరించి నిర్మాణ అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేయాలని, హుజురాబాద్ లో కేటాయించిన స్థలాలు కోర్టు వివాదంలో ఉన్నాయని అట్టి సమస్యను పరిష్కరించి పూర్తిస్థాయి అనుమతులతో జర్నలిస్టులకు అందించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సమస్యల పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బిక్షపతి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కర్ణాకర్ రావు, నాయకులు చట్ల శంకర్, కొమ్ము గణేష్, అతికం రాజశేఖర్, శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సుదర్శన్ రెడ్డి, సురేష్, రవీందర్, సతీష్, తిరుపతి, జయేందర్, శ్రీనివాస్, శేఖర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలి



**-మండల అధ్యక్షులు సిద్దిక్.**

**జమ్మికుంట, ఫిబ్రవరి 24( మన వార్త ప్రతినిధి)**

పరీక్షల సమయంలో విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు సిద్దీక్ సూచించారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి ప్రతిభ పరీక్ష ప్రశ్నాపత్రం స్థానిక విధ్యోదయ పాఠశాలలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిద్దీక్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ నిర్వహించే ప్రతిభ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా మంచి మార్కులు వచ్చే విధంగా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాటాలే కాకుండా పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీయడం కోసం చుక్క రామయ్య ఆధ్వర్యంలో ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రశ్న పత్రం మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే తయారు చేశారని, ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ నుండి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , మరియు జిల్లా కమిటీ సభ్యులు రాకేష్, సందేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వయసేమో చిన్నది కానీ-వికలాంగుడి మనసేమో పెద్దది



**-సుధారాణి ని మర్యాద పూర్వకంగా కలిసిన వికలాంగుడు ఓదెల నరేష్....**

**వేములవాడ ఫిబ్రవరి 24 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

సోమవారం రోజున సికింద్రాబాద్ ఆల్వాల్ లో శంకర పౌండేషన్ సుధారాణి అక్క ని మర్యాద పూర్వకంగా కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పట్టు వస్త్రంతో ఘనంగా సన్మానించి శ్రీ స్వామి వారి ఫోటోతో పాటు లడ్డు ప్రసాదం అందించిన ఓ నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ సుధారాణి అక్క మీద ప్రేమ అభిమానంతో అక్కకు ఫోన్ చేసి తన ఆఫీస్ లో మర్యాద పూర్వకంగా కలవడం చాలా సంతోషం గా ఉంది అని నరేష్ కోరుతున్నాడు. సుధారాణి అక్కను తన స్వంత అక్కల భావిస్తున్నా అని గర్వంగా చెప్తున్న ఓదెల నరేష్ నరేష్ కు ఎలాంటి కష్టం ఉన్న నేను ఉన్న తమ్ముడు నీకు అని మనస్ఫూర్తిగా సుధారాణి చెప్పారు.సుధారాణి అక్క వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న ఓదెల నరేష్.

## ఆల్వాల్ బస్సు స్టాప్ దగ్గర ప్రయాణికులుకు రాగి జావా పంపిణీ చేసిన సుధారాణి...



**వేములవాడ ఫిబ్రవరి 24 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

గత కొన్ని సంవత్సరాలనుండి శంకర పౌండేషన్ సుధారాణి పలు రకాల సేవలు చేసి ఎంతో మందికి ఆదర్శ%శీ%గా నిలుస్తున్నారు. ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమలు చేస్తున్నారు. సోమవారం రోజున ఎండ వేడి తట్టుకోలేక గొప్ప ఆలోచనతో రాగి జావా 200కు పైగా ప్రయాణికులకు ఆర్టీసీ డైవర్ లు మరియు కండక్టర్ లకు స్వయంగా బస్సులు ప్రయాణించే ప్రయాణికులుకు పంపిణీ చేసారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో శంకర పౌండేషన్ సభ్యులు మరియు సుధారాణి వెంట ఉన్న కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఓదెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.